మనమడు ఆర్యతో గాంధీ ఆటవిడుపు

పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని గెలుపుకోసం నెల రోజులుగా విస్తృతంగా ప్రచారంలో తలమునకలైన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పోలింగ్ ముగియడంతో మనుమడితో ఆటలాడుడూ ఆటవిడుపు పొందారు. సోమవారం పోలింగ్ పూర్తయిన విషయం విదితమే. మంగళవారం ఇంట్లోనే తన మనుమడు ఆర్య వీర్‌తో ఆటలాడుతూ కార్టున్ వీడియోలను చూస్తూ ఎమ్మెల్యే గాంధీ సరదాగా గడిపారు. – మియాపూర్, మే 14

మనుమరాలు ఐరాతో మాధవరం కాలక్షేపం

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో 40 రోజులపాటు బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం నిర్విరామంగా పనిచేసిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎన్నికల ఘట్టం ముగియడంతో మంగళవారం తన నివాసంలో కుటుంబ సభ్యులతో కాలక్షేపం చేశారు. ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడం, సమావేశాలు నిర్వహిస్తూ...బిజీబిజీగా గడిపిన ఎమ్మెల్యే కృష్ణారావుకు ఇన్నాళ్లకు విరామం దొరికింది. మనుమరాలు ఐరాతో కలిసి ఆడుకుంటూ.. టీవీలో వార్తలు, క్రికెట్‌ను చూస్తూ సరదాగా గడిపాడు. –కేపీహెచ్‌బీ కాలనీ, మే 14

కూకట్‌పల్లిలో 48.48 శాతం పోలింగ్

- 2023 అసెంబ్లీ ఎన్నికల్లో.. 53.96 శాతం
- ఐదు నెలల్లోనే.. ఐదు శాతం తగ్గిన ఓటింగ్
- కూకట్‌పల్లి చరిత్రలో అత్యల్పం

కేపీహెచ్‌బీ కాలనీ, మే 14: లోక్‌సభ ఎన్నికల ఘట్టంలో భాగమైన ఎన్నికల ఓటింగ్ ప్రక్రియలో కూకట్‌పల్లి నియోజకవర్గంలో కేవలం 48.48 శాతం పోలింగ్ మాత్రమే నమోదైంది. కూకట్‌పల్లి నియోజకవర్గంలో తుది ఓటరు జాబితా ప్రకారం.. 4,82,056 మంది ఓటర్లు ఉండగా, 2,51,424 మంది పురుషులు, 2,30,506 మంది స్త్రీలు, 126 మంది ఇతరులు ఉన్నారు. సోమవారం జరిగిన పోలింగ్ ప్రక్రియలో మొత్తంగా 2,33,714 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 1,22,465 మంది, మహిళలు 1,11,226 మంది, 23 మంది ఇతరులు ఓటు హక్కును వినియోగించుకున్నారు

- కూకట్‌పల్లి నియోజకవర్గంలో 417 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరుగగా.. ఉదయం 9 గంటల వరకు 4.25 శాతం, 11గంటల వరకు 12.50శాతం, మధ్యాహ్నం ఒంటి గంట వరకు 25.12 శాతం, మధ్యాహ్నం 3 గంటల వరకు 39.65 శాతం, సాయంత్రం 5 గంటల వరకు 43.23 శాతం, సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ప్రక్రియ ముగిసే సరికి 48.48 శాతం ఓటింగ్ నమోదైంది.

కూకట్‌పల్లి చరిత్రలో అత్యల్పం...

- కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఐదు నెలల కిందట జరిగిన అసెంబ్లీ ఎన్నికలో 53.96 శాతం ఓటింగ్ జరిగింది. ఈ ఎన్నికలతో పోల్చితే.. పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు పెరిగినా... ఓటింగ్ శాతం మాత్రం 5.48 శాతం తగ్గింది.
- కూకట్‌పల్లి నియోజకవర్గం ఏర్పడిన తర్వాత జరిగిన ఎన్నికల్లో... ఈ ఎన్నికల్లోనే అత్యల్పంగా ఓటింగ్ నమోదైంది. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో 53.49 శాతం, 2014 అసెంబ్లీ ఎన్నికల్లో 49.51 శాతం, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 57.81 శాతం, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 53.96 శాతం నమోదైంది.
- 2019లో పార్లమెంట్ ఎన్నికల్లో కూకట్‌పల్లి నియోజకవర్గంలో 50.72 శాతం ఓటింగ్ నమోదు కాగా, 2023లో(ప్రస్తుతం) జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కేవలం 48.48 శాతం ఓటింగ్ మాత్రమే నమోదు కావడం జరిగింది. గత ఎన్నికల ఓటరు జాబితా కంటే ఈసారి ఓటరు జాబితాలో సుమారు లక్షల ఓటర్లు పెరిగినప్పటికీ పోలింగ్ శాతం చాలా తక్కువగా నమోదైంది.

2019 పార్లమెంట్ ఎన్నికల్లో..

తుది ఓటరు జాబితాలో

మొత్తం ఓటర్లు	: 3,92,807
ఓటు హక్కును వినియోగించుకున్న వారు	: 1,99,227
పురుషులు	: 1,05,226
మహిళలు	: 96,976
ఇతరులు	: 25
పోలింగ్ శాతం	: 50.72%

2024 పార్లమెంట్ ఎన్నికల్లో..

తుది ఓటరు జాబితాలో

మొత్తం ఓటర్లు	: 4,82,056
ఓటు హక్కును వినియోగించుకున్న వారు	: 2,33,714
పురుషులు	: 1,22,465
మహిళలు	: 1,11,226
ఇతరులు	: 23
పోలింగ్ శాతం	: 48.48%

ఓటింగ్ శాతం తగ్గడానికి కారణాలు ఇవే..

- కూకట్‌పల్లిలో గతేడాదితో పోలిస్తే ఓట్ల సంఖ్య పెరిగినప్పటికీ ఓట్ల శాతం భారీగా తగ్గింది. ఓటరు జాబితాలో భారీగా ఓటర్లు చేరినా.. పోలింగ్ రోజున సమీపంలోని కేంద్రాలకు వెళ్లి ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఆసక్తి చూపలేదు.
- గ్రామీణ ప్రాంత ఓటర్లు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోగా.. పట్టణ ఓటర్లు మాత్రం గడప దాటడానికి ఇష్టపడం లేదు.
- పోలింగ్ రోజుకు ముందు రెండు రోజులు వరుసగా శని, ఆదివారాలు సెలవు దినాలు కావడం... పిల్లలకు వేసవి కాలం సెలవులు రావడంతో ఓటర్లంతా సొంత ఊర్లకు వెళ్లారు.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు వేయడానికి, ఆ ఎన్నికల తీరును పరిశీలించడానికి ఇక్కడి ఓటర్లు అక్కడికి భారీగా వెళ్లారు.
- ఓటర్లు ఊర్లకు వెళ్లి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆసక్తి చూపడంతో ఇక్కడ ఓటింగ్ తగ్గింది. పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఓటర్లు బద్ధకించారు.
- వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ఆయా వర్గాల ప్రజలు సెలవు రోజులుగా భావించి ఎంజాయ్ చేయడానికే ప్రాధాన్యతనిచ్చినట్లు తెలుస్తున్నది.
- ఓటరు జాబితా రూపకల్పనలో లోపాలు కూడా పోలింగ్ శాతం తగ్గడానికి కారణాలుగా కనిపిస్తున్నాయి.
- ఓటరు జాబితాలో పేరు ఉన్నా... పోలింగ్ కేంద్రాలు దూరంగా ఉండటం.. కొందరికి ఓటరు స్లిప్‌లు రాకపోవడం, ఎండకు భయపడి, ఎన్నికలపై అవగాహన, ఆసక్తి లేకపోవడంతో ఓటింగ్ శాతం తగ్గినట్లు తెలుస్తున్నది.

భగీరథుడే స్ఫూర్తి : ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

భగీరథ మహర్షి జయంతిలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, సంఘం ప్రతినిధులు

మియాపూర్, మే 14: ఒంటి కాలిపై తపస్సు చేసి సమస్త జీవకోటికి ప్రాణాధారమైన గంగను భువికి తీసుకువచ్చిన భగీరథ మహర్షి యావత్ జాతికి ఆదర్శప్రాయుడని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఆ మహర్షి స్ఫూర్తిగా తొలి సీఎం కేసీఆర్ తెలంగాణలో ప్రతి గడపకు తాగునీటిని అందించిన పథకానికి మిషన్ భగీరథగా నామకరణం చేసి ఆ మహనీయుడికి తగిన గౌరవం ఇచ్చారన్నారు. జగిద్గిరిగుట్ట సగర ఉప్పర సంఘం ఆధ్వర్యంలో భగీరథ మహర్షి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ మాధవరం రోజాదేవిరంగారావుతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భగీరథ మహర్షికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. సగర సంఘం అభివృద్ధికి తన పూర్తి తోడ్పాటును అందిస్తానని, అన్ని వేళలా అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మహర్షి జీవిత చరిత్రను తరతరాలకు అందించేలా సంఘం ప్రతినిధులు పాటుపడాలని ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రంగారావు, సంజీవరెడ్డి, సంఘం ప్రతినిధులు కొండయ్యసాగర్, శ్రీనివాస్‌సాగర్, రాజేష్‌సాగర్, వెంకటస్వామి సాగర్, రవిసాగర్, వెంకటరాములు, రామస్వామి, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించారు.

అలుపెరగకుండా శ్రమించారు

మియాపూర్, మే 14: ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకున్న నియోజకవర్గ ఓటర్లతో పార్టీ శ్రేణులకు, బీఆర్ఎస్ అభిమానులకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన స్వల్ప కాలంలోనే పార్లమెంటు ఎన్నికలు వచ్చినప్పటికీ తనకు అఖండ మెజార్టీ అందించడమే కాకుండా.. బీఆర్ఎస్ చేవెళ్ల అభ్యర్థి కాసాని గెలుపుకోసం నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు తామే అభ్యర్థిలా భావించి అలుపెరగకుండా శ్రమించారని అభినందించారు. ఈ మేరకు ఎమ్మెల్యే గాంధీ మంగళవారం ఓ పత్రికా ప్రకటనను విడుదల చేశారు. కార్యకర్తలే ఎప్పటికయినా పార్టీకి బలమని, బలగమని గులాబీ సైనికులు ఈ ఎన్నికల ద్వారా మరోసారి నిరూపించారని ఈ సందర్భంగా నియోజకవర్గ, డివిజన్, కాలనీ, బూత్ స్థాయి నేతలు, మహిళా కార్యకర్తలకు ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముమ్ముందు ఎన్నికలలోనూ ఇదే స్ఫూర్తిని చాటాలని ఆయన పిలుపునిచ్చారు.



ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు ఆహ్వానపత్రాలు అందజేస్తున్న సంక్షేమ సంఘాల ప్రతినిధులు

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను కలిసిన ప్రజలు

కుత్బుల్లాపూర్, మే 14 : కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను మంగళవారం నియోజకవర్గానికి చెందిన పలు సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కాలనీవాసులు, పార్టీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలపై వినతిపత్రాలు అందించారు. సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆయా కాలనీల్లో జరిగే వివిధ కార్యక్రమాలకు ముఖ్యఅతిథులుగా హాజరుకావాలని కోరుతూ ఆహ్వానపత్రాలు అందించారు.

కార్మికులకు అండగా ఉంటా

కేపీహెచ్‌బీ కాలనీ, మే 14 : కార్మికులకు అండగా ఉండి సేవలందించేందుకు ఎల్లప్పుడు సిద్ధమని బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అన్నారు. నగరంలోని ఖాజాగూడలో జూబ్లీ రెడీ మిక్స్ కంపెనీ యజమాని నారాయణ రెడ్డి దగ్గర షబ్బీర్ అనే కార్మికుడు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న షబ్బీర్‌ను ఆకస్మాత్తుగా పని నుంచి తొలగించడంతో పాటు అతనికి ఇవ్వాల్సిన రెండు నెలల జీతం డబ్బులను ఇవ్వలేదు. బాధిత కార్మికుడు యజమానిని జీతం డబ్బులు ఇవ్వాలని పలుమార్లు వేడుకున్నా ఫలితం లేకపోవడంతో కార్మిక సంఘం నాయకుడు రవి సింగ్‌ను ఆశ్రయించాడు. వెంటనే కంపెనీ యజమానితో చర్చలు జరిపి కార్మికుడికి రావాల్సిన రూ.40 వేల జీతం డబ్బులను ఇప్పించాడు. కార్యక్రమంలో సంఘం నాయకులు అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్, కిరణ్ తదితరులు ఉన్నారు.

బాధిత కార్మికుడికి జీతం డబ్బులను అందిస్తున్న కార్మిక నాయకుడు రవిసింగ్

కొంపల్లిలో భగీరథ మహర్షి జయంతి

మేడ్చల్ జిల్లా సగర సంఘం ఆధ్వర్యంలో కొంపల్లిలో భగీరథ మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ హాజరై భగీరథ చిత్రపటానికి పూలదండలు వేసి వేడుకలను ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మాదంశెట్టి కృష్ణసగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దబుద్దుల సత్తీశ్‌సగర, స్థానిక సంఘం అధ్యక్షులు శేఖర్, బగారు నర్సింహ, ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జెమ్మి దేవేందర్ ఆయా పార్టీల నేతలు శివాజీ రాజు, మల్లారెడ్డి, ప్రశాంత్ గౌడ్, దేవేందర్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు. – కుత్బుల్లాపూర్,మే14

సమస్యల పరిష్కారానికి కృషి

కొలన్ శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరిస్తున్న నిజాంపేట్ కార్పొరేషన్ 12వ డివిజన్ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు

దుండిగల్,మే 14 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ (ఎన్ఎంసీ)కు చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి (కేఎస్ఆర్)ని పలువురు నేతలు మంగళవారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 12వ డివిజన్‌కు చెందిన ముదునూరి కృష్ణంరాజు, నర్సింహ యాదవ్, జంపన శ్రీనివాస్, కోటేశ్వరమ్మ, ఇస్మాయిల్, శ్రీను, బాలరాజు, శ్రీనివాస్‌యాదవ్, గన్నవరపు రమేశ్, జాగారాపు శ్రీనివాస్ తదితరులు కేఎస్ఆర్‌ను కలిసి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌లకు చేరిన ఈవీఎంలు

స్ట్రాంగ్ రూమ్‌కు సీల్ వేస్తున్న అధికారులు

మియాపూర్, మే 14: చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. కాగా, నియోజకవర్గంలో 633 కేంద్రాల్లో పోలింగ్‌కు ఉపయోగించిన ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు, కంట్రోల్ యూనిట్లను చేవెళ్లలోని బండారు కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంకు ఇక్కడి నియోజకవర్గ ఎన్నికల అధికారులు పటిష్ట బందోబస్తు నడుమ ప్రత్యేక వాహనాల్లో తరలించారు. జిల్లా ఎన్నికల అధికారి, సాధారణ పరిశీలకుల సమక్షంలో ఏఆర్‌వో స్నేహ శబరీష్ వాటిని నియోజకవర్గానికి కేటాయించిన స్ట్రాంగ్ రూంలో భద్రపరిచి సీల్ వేయించారు. కౌంటింగ్ రోజున తిరిగి వాటిని బయటకు తీసుకువస్తామని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా.. విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన ఏఆర్‌వో స్నేహ శబరీష్ సహా డీసీలు, ఇతర ఎన్నికల నిర్వహణ బాధ్యులను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక్ అభినందించారు.

మహిళ అదృశ్యం

సాయవ్వ

మియాపూర్, మే 14: కూలీ పనులకు వెళ్లిన ఓ మహిళ అదృశ్యమైన ఘటన మియాపూర్ ఠాణా పరిధిలో చోటుచేసుకున్నది. మంగళవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మియాపూర్ మక్తకు చెందిన పోచయ్య సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తుండగా.. ఆయన భార్య సాయవ్వ(50) కూలీ పనులు చేస్తున్నది. రోజువారీ కూలీ పనుల నిమిత్తం 7వ తేదీన సాయవ్వ మియాపూర్ అడ్డాకు వెళ్లింది. సాయంత్రం అయినా తిరిగి రాలేదు. ఆమె ఆచూకీ కోసం ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో మియాపూర్ ఠాణాలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గోదావరి జలాలు రోడ్డుపాలు

నందానగర్‌లో వాల్వ్ నుంచి వృధాగా పోతున్న గోదావరి జలాలు

జగద్గిరిగుట్ట, మే14 : వందల కిలోమీటర్ల నుంచి నగరవాసుల గొంతు తడిపేందుకు వచ్చిన గోదావరి జలాలు అధికారుల నిర్లక్ష్యంతో నేల పాలవుతున్నాయి. రంగారెడ్డినగర్ డివిజన్ నందానగర్‌లో పైప్‌లైన్ వాల్వ్ నుంచి నీరు లీకవుతున్నది. వారంరోజుల నుంచి నీరు వదిలినప్పుడు రెండు గంటలకు పైగా తాగునీరు రహదారిపై ప్రవహిస్తున్నది. దీంతో విలువైన జలాలు వృధాగా పోవడంతోపాటు కాలనీవాసులకు తగినన్ని అందడంలేదు. ఇలాగే కొనసాగితే కలుషితాలు చేరుతాయని అక్కడివారు ఆందోళన చెందుతున్నారు. అధికారులు ఇకనైనా పరిశీలించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

యూజీడీతో మురుగు సమస్య పరిష్కారం

యూజీడీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు

మియాపూర్, మే 14: యూజీడీ నిర్మాణంతో మురుగు నీటి సమస్యలకు శాశ్వత పరిష్కార చర్యలు చేపడుతున్నట్లు హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. పాత లైన్ల మార్పు కొత్త వాటి నిర్మాణంతో విస్తృత పరుస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని హెచ్ఎంటీ శాతవాహన నగర్‌లో చేపడుతున్న యూజీడీ పైప్‌లైన్ పనులను కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని సింహభాగం కాలనీల్లో యూజీడీ నిర్మాణాలను పూర్తి చేసి సీసీ రోడ్డులను నిర్మించి అందుబాటులోకి తెచ్చామన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు పోతుల రాజేందర్, కాలనీవాసులు యాదిరెడ్డి, రామకోటేశ్వర్‌రావు, కృష్ణమూర్తి, అందె నర్సింహ, మదన్, సీతారాముడు, వెంకట్రామిరెడ్డి, రామేశ్వర్, బాబురావు, బసవలింగయ్య, ప్రకాశ్, బసవరాజు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా శిక్షణ

విజ్ఞాన్ విద్యా సంస్థల వైస్ చైర్‌పర్సన్ రాణి రుద్రమదేవి

ప్రతిభకనబర్చిన విద్యార్థులతో విజ్ఞాన్ విద్యా సంస్థల వైస్ చైర్మన్ రాణిరుద్రమదేవి, పాఠశాల యాజమాన్యం

దుండిగల్,మే 14 : విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులు భవిష్యత్‌లో ఏ రంగంలోనైనా రాణించడానికి చదువుతోపాటు అవసరమైన వ్యక్తిత్వ వికాసం, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల్లో తగిన శిక్షణ ఇస్తున్నామని విజ్ఞాన్ విద్యా సంస్థల వైస్ చైర్‌పర్సన్ రాణి రుద్రమదేవి అన్నారు. సోమవారం సీబీఎస్ఈ పదవ తరగతి ఫలితాలు వెల్లడించిన నేపథ్యంలో మంగళవారం నిజాంపేట్‌లోని విజ్ఞాన్ స్కూల్‌లో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను ఆమె అభినందించారు. తమ పాఠశాలకు చెందిన పి.వైష్ణవి 500మార్కులకు 496 సాధించడం సంతోషంగా ఉందన్నారు. అదే విధంగా కె.సాయితేజో అరుణిమ (496), ప్రణవ్‌రామ్ మనోహర్(493), సోనీ సార్థక్(491), జి.హార్థిక(490) మార్కులతో తమ ప్రతిభను చాటారన్నారు. ప్రతి ముగ్గురిలో ఒకరు 95శాతానికి పైగా మార్కులు సాధించగా.. 380 మంది విద్యార్థులు 80శాతం ఆ పైగా మార్కులు సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. ఇంతటి విజయాలను అందుకున్న విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అభినందించారు. ప్రిన్సిపాల్ పద్మజ మాట్లాడుతూ.. ప్రతి టీచర్ కృషికి ఈ ఫలితాలు నిదర్శనమన్నారు. తమకు సంపూర్ణ సహకారం అందించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను విజ్ఞాన్ స్కూల్ యాజమాన్యం శాలువాలతో సత్కరించింది. కార్యక్రమంలో పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు

నేతలు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బండి రమేశ్

కేపీహెచ్‌బీ కాలనీ, మే 14 : మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డి గెలుపు కోసం పని చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేశ్ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం కూకట్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన ప్పటి నుంచి కాలనీలు, బస్తీల్లో తిరుగుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేసిన నేతలందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, వేణు, మాజీ అధ్యక్షుడు శేరి సతీశ్ రెడ్డి, జి.వెంకటేశ్వర్‌రావు, గాలి బాలాజీ, సాధు ప్రతాప్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

బీజేపీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు

మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు కోసం పని చేసిన బీజేపీ నాయకులు, కార్యకర్తలకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల తేదీ నుంచి పోలింగ్ ప్రక్రియ ముగిసేవరకు గెలుపు కోసం కష్టపడి పనిచేసిన బీజేపీ డివిజన్ల అధ్యక్ష, కార్యదర్శులు, పార్టీ అనుబంధ కమిటీల సభ్యులు, నాయకులు, కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఓటు హక్కును వినియోగించుకున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 14 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో మంగళవారం కూరగాయల ధరలు (కేజీ–రూపాయలు) క్రింది విధంగా ఉన్నాయి. టమాట 23, వంకాయ 23, బెండకాయ 35, పచ్చిమిర్చి 50, బజ్జి మిర్చి 35, కాకరకాయ 35, బీరకాయ 35, క్యాబేజి 18, ఫ్రెంచ్ బీన్స్ 85, క్యారెట్ 35, కాలీఫ్లవర్ 18, దొండ 28, చిక్కుడు 65, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 23, క్యాప్సికం 45, ఆలుగడ్డ 28, కీరా 18, దోసకాయ 15, సొరకాయ11, పొట్లకాయ (1) 15, కందగడ్డ 70, ఉల్లిపొరక 65, ఉల్లిగడ్డ 22, మామిడికాయ(1) 10 నుంచి 15, అరటికాయ(1) 7 నుంచి 8, చామగడ్డ 40, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 23, గుమ్మడికాయ 35, నిమ్మకాయలు(12) 65 నుంచి 75, మునగకాయ(1) 4 నుంచి 5, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 220, అల్లం 180, వెల్లుల్లి 240, చింతపండు 120, పండుమిర్చి 80 గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

PUBLIC NOTICE
(for ADDING SURNAME)

My client **ANEESHKANTH** (AADHAAR No. 7734 1230 6909, PAN NO. BHRPA7860B, PASSPORT No. Z5800885), S/o. VENKATA LAKSHMIKANTH TEKUMALLA, R/o. Hyderabad, T.S. hereby intends to add his surname i.e. **ANEESHKANTH TEKUMALLA** and Further my client wants to continue his complete name along with surname i.e. **ANEESHKANTH TEKUMALLA** in all records like AADHAAR CARD, PAN CARD, PASSPORT, other Official Records and continue the said name in all other his future reference at anywhere else during his lifetime period. Hence I hereby intimate to the General Public that if any person or Organisation or Institution/s is having any objection, contact below mentioned name and address on or before **five (5) days** from the date of this publication.

Sd/- **S.VENKAT RAO**
M.COM, LL.B.
Advocate
Plot No.1, KONDAPUR "x" ROAD, SERILINGAMPALLY, HYDERABAD. **Cell: 9848247466**